
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 17 | హైదరాబాద్ | 07 సోమవారం అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-




## హెజ్బొల్లా అంతమే లక్ష్యంగా గాజాలో మసీదుపై

# ఇజ్రాయెల్ దాడి..





### 24 మంది దుర్మరణం

హెజ్‌బొల్లాను అంతం చేయడమే లక్ష్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు భీకర పోరాటం చేస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజామున సెంట్రల్ గాజా లోని ఓ మసీదుపై ఇజ్రాయెల్ చేసిన దాడిలో 24 మంది మరణించినట్లు పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. మృతులంతా పురుషులేనని వెల్లడించారు.డెయిర్ అల్-బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆసుపత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదులో నిరాశ్రయులైన జనం ఉంటున్నారు. ఆదివారం ఉదయం మసీదుపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయడంతో 24 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ దాడిపై ఇజ్రాయెల్ ఎలాంటి ప్రకటన చేయలేదు.ఉత్తర లెబనాన్‌లోని శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ అధికారి, అతడి కుటుంబసభ్యులు మరణించారని హమాస్ శనివారం వెల్లడించింది. పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడితో మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఒక్క గాజాలోనే దాదాపు 42 వేల మంది మరణించారు.యుద్ధం ప్రారంభం నుంచి హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. కానీ ఇటీవల హెజ్‌బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంత మంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దాంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

## ఆయుధాలపై ఆంక్షలు సిగ్గుచేటు..

### మాక్రాన్‌పై నెతన్యాహూ ఆగ్రహం

**న్యూఢిల్లీ:తెలంగాణవీణ**

ఇజ్రాయెల్-హమాస్ మధ్య ప్రారంభమైన యుద్ధం క్రమంగా మధ్యప్రాశ్చం మొత్తానికి విస్తరిస్తున్నది. హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌లను తుదముట్టించడమే లక్ష్యంగా నెతన్యాహూ దళాలు ముందుకు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వేలాది మంద్రి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

మిగతా 2 లో



## కాంగ్రెస్ మోసాలపై

# చర్చించండి..


### యువతకు హరీశ్‌రావు పిలుపు..



గతేడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదని.. రైతు బంధును నిలిపివేశారని.. రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారని ఆరోపించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారని.. పది నెలలు గడిచినా అతీగతి లేదన్నారు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారని విమర్శించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించాలని పిలుపునిచ్చారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు.

## భూమికి మరో ముప్పు..

### దూసుకువస్తున్న మరో భారీ సౌర తుఫాను..!



త్వరలోనే భారీ సౌర తుఫాను భూమిని తాకనున్నది. ఇది కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నాసా హెచ్చరించింది. సూర్యుడి ఉపరితలంపై పేలుళ్లు సంభవిస్తుంటాయి. దాని కారణంగా ఏర్పడే కణాలు, అయస్కాంత క్షేత్రాలు, ఇతర పదార్థాలతో కలిసి అవి భూమి వాతావరణాన్ని తాకుతుంటాయి. దీన్నే సౌర తుఫానుగా పేర్కొంటుంటారు. ఇది ఉపగ్రహాలతో పాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంటుందని నాసా పేర్కొంది. ఈ సౌర తుఫానును ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు.ఈ క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఉపగ్రహ ఆపరేటర్స్‌ని భారతీయ అంతిరక్ష పరిశోధనా సంస్థ అప్రమత్తం చేసింది. సౌర తుఫాను నేపథ్యంలో రాబోయే కొద్దిరోజులు కీలమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ సౌర తుఫాను భారత్‌పై ఎక్కువగా ప్రమాదం ఉండదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఇంతకు ముందు వచ్చిన సౌర తుఫాన్‌తో సమానంగా ఉంటుందని చెప్పారు. తాజాగా వచ్చే తుఫాను భూమిని తాకేందుకు మరికొద్ది రోజుల సమయం ఉందన్నారు. భారత్‌పై పెద్దు ప్రభావం ఉండకపోవచ్చన్న ఆయన.. కొంత సమయం వేచి చూడాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది మే మాసంలోనూ బలమైర సౌర తుఫాను భూమిని తాకిన విషయం విధితమే.

## త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం తీసుకొస్తాం : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ :తెలంగాణవీణ**




రాబోయే కొద్ది రోజుల్లో ఆర్‌వోఆర్ 2024 చట్టం తీసుకురాబోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని డిప్యూటీ కలెక్టర్లు, 257 రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు, 970 తహసీల్దార్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రైతులు ఇబ్బందులు పడకుండా ఈ చట్టం దేశంలోనే ఆదర్శంగా ఉండ బోతుం దన్నారు. అధి కారుల నుంచి సూచనలు, సలాహాలు ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10,900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారిని నియమించాలని అధికారులు కోరు తున్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రితో సమావేశమై ఇంకా అనేక అంశాలు చర్చిస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో 2024 తీసుకురా బోతున్నాం. భూములు ఉన్న ప్రతి ఒక్క ఆసామికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి పాలన ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## డబుల్ ఇంజిన్ ప్రభుత్వమంటే..

# డబుల్ లూటే..

డబుల్ ఇంజిన్ ప్రభుత్వమంటే.. డబుల్ లూటీ అంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆదివారం జనతా కీ అదాలత్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం మాట్లాడుతూ ఢిల్లీ ప్రజల ప్రేమ, మద్దతు, నమ్మకమే నా నిజాయితీకి నిదర్శనమన్నారు. యూపీలో గత ఏడేళ్లుగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని.. అక్కడ విఫలమయ్యారన్నారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం పేరు చెప్పమని వారిని అడగాలన్నారు. గుజరాత్‌లో 30 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నారని.. అక్కడ ఒక్క బడిని కూడా బాగు చేయలేదంటూ విమర్శించారు. అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఉన్నాయని.. అక్కడ చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలన్నారు.వచ్చే ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతారన్నారు. ఢిల్లీలో చేసిన ఏ ఒక్క పనైనా 22 రాష్ట్రాల్లో ఒక్క ఏడాదిలో చేయాలన్నారు. పదేళ్లలో చేసింది ఏమీ లేదని.. 11వ సంవత్సరంలోనైనా ఏదో చేశారనుకుంటారన్నారు. ఢిల్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని తాను ప్రధానికి చెబుతున్నానని.. ఫిబ్రవరిలో 22 రాష్ట్రాల్లో ఒక్కడో ఒక చోట ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. అలా చేస్తే తానే ఎన్నికల్లో మోదీకి ప్రచారం చేస్తానన్నారు. ఢిల్లీ సీఎం అతిషీ మాట్లాడుతూ అత్యంత వేడిలోనూ 24 గంటలు కరెంటు అందుబాటులో ఉన్న ఏకైక ప్రదేశం ఢిల్లీ మాత్రమేనన్నారు. అయినా బిల్లులు జీరో వచ్చాయన్నారు. ఇది అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ అని.. బీజేపీ వ్యతిరేక పార్టీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం



ఢిల్లీలోని మురికివాడలను ఒక్కొక్కటిగా కూల్చివేస్తోందన్నారు. ఆరు నెలల కిందట వృద్ధాప్య పింఛను నిలిపివేసిందని విమర్శించారు.



## 9న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టీచర్ నియామక పత్రాలు .

### సీఎస్ శాంతి కుమారి

ఈ నెల తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సీఎం ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. తొమ్మిదో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ఆమె ఆదివారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు

## వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా..

# ముఖ్యమంత్రికి సోయిలేదు



**హైదరాబాద్: తెలంగాణవీణ**

రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణమని విమర్శించారు. పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నరు, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారని దుయ్యబట్టారు. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం చోటుచేసుకున్నది చెప్పారు.వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ముఖ్యమంత్రికి చలనం లేదని, ప్రభుత్వానికి బాధ్యత లేదని ఫైరయ్యారు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదని హెచ్చరించారు. అన్నదాతలు ఆత్మస్థయిర్యం కోల్పోవద్దని కోరారు. ముంచే రోజులు తొందర్లోనే పోతాయని, మంచి రోజులు మళ్లీ వస్తాయంటూ ట్వీట్ చేశారు.“పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నారు. కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణం. ఓవైపు సాగునీటి సంక్షోభం. మరోవైపు రుణమాఫీ ద్రోహం. ఇంకోవైపు రైతుభరోసా మోసం. కౌలు రైతులకూ అందని సాయం. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం. వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా చలనం లేదు. ముఖ్యమంత్రికి సోయి లేదు.. ప్రభుత్వానికి బాధ్యత లేదు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన.. సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదు. అన్నదాతలారా ఆత్మస్థయిర్యం కోల్పోకండి. ముంచే రోజులు పోతాయ్.. మళ్లీ మంచిరోజులొస్తాయ్.”

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణవీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## గతాన్ని పరిరక్షిస్తేనే.. భవిష్యత్తు!

## నేడు అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే

ఇటీవల మనం ఒక శుభవార్త విన్నాం. ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చాలని కోరుతూ 10 జియోలాజికల్ సైట్ల పేర్లను ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు కేంద్ర ప్రభుత్వం పంపించింది. ప్రస్తుతం దేశంలో 100కు పైగా జియో– హెరిటేజ్ సైట్లు ఉన్నాయి. వాటిలో 34 మాత్రమే నేషనల్ జియోలాజికల్ మాన్యుమెంట్స్‌గా గుర్తింపు పొందాయి. భూమికి సంబంధించిన చరిత్రను తెలుసుకోవడంలో కీలకపాత్ర పోషించే వాటిని లేదా భౌగోళికంగా ఎర్త్ సైన్స్ పరంగా ప్రాధాన్యం ఉన్న స్థలాలను జియో– హెరిటేజ్ సైట్లుగా వ్యవహరిస్తుంటారు.తెలంగాణ విషయానికి వస్తే ఇక్కడ భౌగోళిక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. పాండవుల గుట్ట హిమాలయాల కంటే ముందు నుంచీ ఉన్నదని చెప్పేందుకు ఆధారాలు లభ్యమవుతున్నాయి. అదే విధంగా కరీంనగర్, కొత్తగూడెం, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో రాక్షస బల్లుల శిలాజాలు, ప్రాచీన కాలపు తాబేళ్లు, ఇతర జంతువుల పాదముద్రలు కూడా బయటపడ్డాయి. %+వశీంఱజవతీంఱ%ఎ సాధారణంగా ఆర్కియలాజికల్ సైట్లకు చట్టపరమైన భద్రత ఉంది. జియో– హెరిటేజ్ సైట్లకు మాత్రం అలాంటి భద్రత లేదు. ఈ నేపథ్యంలోనే జియోలాజికల్ హెరిటేజ్ రక్షణే ధ్యేయంగా జియో–హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ బిల్లు 2022 రూపుదిద్దుకుంది. త్వరలోనే ఇది చట్టరూపం దాల్చే అవకాశం కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 1200 దాకా ప్రపంచ వారసత్వ ప్రదేశాలున్నా యి. ఇందులో 43 భారత్‌కు చెందినవి. వీటిలో జియోలాజికల్ సైట్ ఒక్కటి కూడా లేదు.

జియోలాజికల్ సైట్లకు ఉన్న ప్రాధాన్యం నేపథ్యంలో అక్టోబర్ 6న అంతర్జాతీయ జియో డైవర్సిటీ డేను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జియోలాజికల్ సైట్లకు కూడా వివిధ రకాల గుర్తింపులు లభిస్తే వాటిని పరిరక్షించుకోవడం మరింత తేలికవుతుంది. దేశంలో వందకు పైగా అద్భుతమైన జియోలాజికల్ సైట్లు ఉన్నప్పటికీ, సమాజంలో మాత్రం వాటి పరిరక్షణ విషయంలో అంతగా అవగాహన ఉండటం లేదు. మహారాష్ట్రలోని లూనార్ క్రేటర్, మధ్యప్రదేశ్‌లోని భేడా ఘాట్, ఆంధ్రప్రదేశ్‌లోని గండికోట లోయ, తెలంగాణలోని పాండవుల గుట్ట.. ఇలా మరెన్నో అద్భుతమైన జియోలాజికల్ సైట్లు మన దేశంలో ఉన్నాయి. వీటిలో అనేకం పర్యాటక కేంద్రాలుగా మారాయే తప్ప వాటి భౌగోళిక ప్రాధాన్యం మాత్రం అంతగా ప్రాచుర్యంలోకి రావడం లేదు. వాటి రక్షణ విషయాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వాటికి యునెస్కో గ్లోబల్ జియోపార్క్ గుర్తింపు లభిస్తే అవి మరింతగా ప్రాచుర్యంలోకి వచ్చే అవకాశం ఉంటుంది.

జియో పార్కుల భావనకు రెండు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది.గ్లోబల్ జియోపార్క్స్ నెట్‌వర్క్ (జీజీఎన్) 2024 అక్టోబర్ 6న అంతర్జాతీయ జియో డైవర్సిటీ డేను నిర్వహిస్తోంది. ఈ వేడుకను నిర్వహించుకోవడం అంతర్జాతీయ ప్రాధాన్యం ఉన్న జియోలాజికల్ హెరిటేజ్ సైట్లను కాపాడుకోవడం, భూమి చరిత్రకు గుర్తుగా వాటిని సంరక్షించుకోవడం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవం తోడ్పడుతుంది. ఈ సంవత్సరం గ్లోబల్ జియోపార్క్స్ నెట్‌వర్క్ తన 20వ వార్షికోత్సవాన్ని కూడా నిర్వహించుకోవడం ఓ విశేషం. 2021లో యునెస్కో అంతర్జాతీయ జియోడైవర్సిటీ డేను ప్రకటించింది. నాటి నుంచి ఏటా ఈ దినోత్సవాలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 48 దేశాల్లో 213 యునెస్కో గ్లోబల్ జియోపార్కులు ఉన్నాయి. ఏటా కొత్తగా పది నుంచి ఇరవై దాకా విభిన్న స్థలాలను వాటికి జోడిస్తుంటారు. ఇదే విధమైన గుర్తింపును జాతీయ స్థాయిలో ప్రకటించడం కూడా ఈ స్థలాల పరిరక్షణకు, అవి ప్రాచుర్యంలోకి వచ్చేందుకు తోడ్పడుతుంది. ఇటీవలే తెలంగాణలో పాండవుల గుట్టకు ఈ విధమైన గుర్తింపు లభించింది. ఇలాంటి గుర్తింపు పొందిన ప్రాంతం తెలంగాణలో ఇదొక్కటే కావడం విశేషం. ఇప్పుడిప్పుడే జియో డైవర్సిటీ భావన ప్రజల్లోకి వెళ్తోంది. దక్కన్ హెరిటేజ్ అకాడమీ, పర్యావరణ, సాంస్కృతిక సంస్థలు, కొంతమంది వ్యక్తులు కొన్నేళ్లుగా ఈ అంశంపై విశేషమైన కృషి చేస్తున్నారు.

తెలంగాణ విషయానికి వస్తే ఇక్కడ భౌగోళిక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. పాండవుల గుట్ట హిమాలయాల కంటే ముందు నుంచీ ఉన్నదని చెప్పేందుకు ఆధారాలు లభ్యమవుతున్నాయి. అదే విధంగా కరీంనగర్, కొత్తగూడెం, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో రాక్షస బల్లుల శిలాజాలు, ప్రాచీన కాలపు తాబేళ్లు, ఇతర జంతువుల పాదముద్రలు కూడా బయటపడ్డాయి. ఇవన్నీ 160 నుంచి 200 మిలియన్ సంవత్సరాల కిందటివని అంచనా. హైదరాబాద్‌లోని మౌలాలీ పహాడ్‌కు కూడా అద్భుతమైన వారసత్వ ప్రాధాన్య చరిత్ర ఉంది. వీటిని గనుక మనం కోల్పోతే తిరిగి తెచ్చుకోలేం. యావత్ భూగోళ చరిత్ర వారసత్వం వాటికి ఉంది. అందుకే ఇలాంటి భౌగోళిక వైవిధ్య ప్రాంతాలను కాపాడుకునేందుకు ప్రజలే ముందుకు రావాలి. శిలా రాతి యుగం నుంచి లోహ యుగం దాకా ప్రాచీన చరిత్రను తమలో దాచుకున్న ప్రాంతాలెన్నో తెలంగాణలో ఉన్నాయి. పాండవుల గుట్ట, భువనగిరి, దేవరకొండ, ఉంద్రు కొండ, బొమ్మలమ్మ గుట్ట లాంటి ఎన్నో కొండలు, ప్రదేశాలు, ప్రాంతాలు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పటికైనా ఈ ప్రాంతాల విశేషాలను భద్రపరిచేందుకు ప్రభుత్వం, ప్రజలు నడుం బిగించాల్సిన అవసరం ఉంది.

పాండవుల గుట్ట విషయానికి వస్తే.. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇది ఉంది. 1990 కన్నా ముందే దీని ప్రాధాన్యం వెలుగులోకి వచ్చింది. ప్రాచీన కాలపు పెయింటింగ్‌లు, గుహలు, ప్రాచీన ఆవాసాలకు సాక్ష్యాధారాలు ఇక్కడ ఉన్నాయి. ఈ పెయింటింగ్‌లలో ఎద్దు, పులి లాంటి జంతువుల బొమ్మలు, వృత్తాలు, చతురస్రాలు, రేఖాగణిత సంబంధిత చిత్రాలు, స్వస్తిక్ చిహ్నం, విల్లు, బాణాలు, కత్తి లాంటి చిత్రాలు ఉన్నాయి. భూమి చరిత్రకు సంబంధించిన విశేషాలను జియో హెరిటేజ్ సైట్లు అందిస్తాయి. భూమి గతాన్ని ఇవి చాటిచెబుతాయి. సెయింట్ మేరీ ఐలాండ్‌లోని కాలమర్ బసాల్ట్ కావచ్చు, లేదంటే మహారాష్ట్రలోని లోనార్ క్రేటర్ కావచ్చు.. ఇవన్నీ కూడా అగ్నిపర్వతాల పేలుళ్లు, ఉల్కాపాతం, ప్రాచీన మానవ ఆవాసాలు.. ఇలా ఎన్నో విశేషాలకు సాక్ష్యాలు. అందుకే జియోలజిస్టులు, ఇతర పరిశోధకులను ఇవి అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రాచీన కాలపు శీతోష్ణస్థితులు, భూమి పొరలు, పర్వతాలు రూపుదిద్దుకున్న క్రమం ఇలా మరెన్నో విశేషాలను ఇవి అందిస్తాయి. దేశంలో ఇప్పటి వరకు 34 ప్రదేశాలను నేషనల్ జియోలాజికల్ మాన్యుమెంట్లుగా గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓల్కనోజెనిక్ బెడెడ్ బైరేట్స్ (మంగంపేట), తిరుపతి ఎపర్చీన్ అన్ కన్ఫార్మిటీ (చిత్తూరు), తిరుమల సహజ శిలాతోరణం, ఎర్రమట్టి దిబ్బలు (విశాఖపట్నం) ఈ విధమైన గుర్తింపు పొందా యి. తెలంగాణలో పాండవుల గుట్టకు ఈ గుర్తింపు లభించింది. కేరళలో అంగాడిపురం లేటరైట్ (మల్లాపురం), వర్కాల క్లిఫ్ సెక్షన్ (వర్కాల), తమిళనాడులో నేషనల్ ఫాసిల్ ఉడ్ పార్క్ (పెరంబలూర్), సెయింట్ థామస్ చర్నోక్కైట్, కరాయ్ బద్లాండ్స్ ఫార్మేషన్ ఫాసిల్ పార్క్(పెరంబలూర్), గుజరాత్‌లోని ఎడ్డీ కరెంట్ మార్కింగ్ సెడిమెంటరీ స్ట్రక్చర్స్ (మహిసాగర్), రాజస్థాన్‌లోని సెంద్రా గ్రానై ట్.. ఇలా పలు రాష్ట్రాల్లో మొత్తం 34 ప్రదేశాలు ఈ విధమైన గుర్తింపు పొందాయి.

# ఆయుధాలపై ఆంక్షలు సిగ్గుచేటు..

మొదటిపేజీ తరువాయి

ఐడీఎఫ్ దాడుల ధాటికి లక్షలాది మంది నిరాశ్రయులై ఇతర ప్రాంతాలకు వలసవెళ్లారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను నిలిపివేయాలంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ పిలుపునిచ్చారు. రాజకీయ పరిష్కారమే కీలకమని భావిస్తున్నట్లు చెప్పారు. గాజాలో పోరాడటానికి ఇజ్రాయెల్‌కు తాము ఆయుధ విక్రయాలను ఆపేస్తున్నామని చెప్పారు. కాల్పుల విరమణ పిలుపును నెతన్యాహు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇది ఇజ్రాయెల్ పొరపాటని, దాని భద్రతపై కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు. యుద్ధం విద్వేషాలకు దారి తీసిందన్నారు. లెబనాన్ మరో గాజాలా మారకూడదని వెల్లడించారు. లెబనాన్‌లో సరిహద్దులకు దళాలను పంపాలన్న నెతన్యాహు నిర్ణయాన్ని మాక్రాన్ తప్పుపట్టారు.దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాక్రాన్ నిర్ణయాన్ని ఖండించారు. ఇరాన్ నేతృత్వంలోని అరాచక శక్తులతో ఇజ్రాయెల్ పోరాడతున్నదని, అందువల్ల ఇజ్రాయెల్ వైపు ప్రపంచం నిలవాలన్నారు. కానీ, మాక్రాన్‌తో సహా ఇతర పాశ్చాత్య నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటని మండిపడ్డారు. హెజ్‌బొల్లా, హమాస్, హౌతీలపై ఇరాన్ ఆయుధ నిషేధం విధిస్తుందా అని ప్రశ్నించారు. గతేడాది అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడుల్లో వేలాది మంది ఇజ్రాయెలి పౌరులు మరణించారు. అందుకే తాము గాజా, లెబనాన్‌లో పోరాడుతున్నామని చెప్పారు. పాశ్చాత్య దేశాలు తమకు అండగా నిలిచినా.. లేకున్నా ఈ యుద్ధం గెలిచే వరకు ఇజ్రాయెల్ పోరాడుతుందని స్పష్టం చేశారు.కాగా, లెబనాన్ రాజధాని బీరుట్‌లోని ఫ్రెంచ్ బహుళజాతి కంపెనీ టోటల్ ఎనర్జీస్ గ్యాస్ స్టేషన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. దీంతో స్టేషన్‌లో భారీ అగ్నిప్రాంతం జరిగింది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి.

# నూతన ఎంఈఓ గా నియామకమైన సాంగని యాదగిరి

రామాయంపేట తెలంగాణవీణ

రామాయంపేట.పట్టణం వంజరి సంఘ భవనంలో ఆదివారం.రోజున నూతనంగా నియమితులైన నిజాంపేట మండల విద్యఅధికారి.సాంగని యాదగిరికి.ఎంపీపీ ఎస్ రామాయంపేట ప్రధాన ఉపాధ్యాయులు నవాత్ ప్రమోద్,రామాయంపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పటేరి రాముకు రామాయంపేట పట్టణ అధ్యక్షులు నవాత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వంజరి కుల సంఘ సభ్యులు శాలువా లతో ఘనంగా సన్మానించారు పదోన్నతి పొందిన సభ్యులు మరింత ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.



# జోరందుకున్న బీ జె పీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

తెలంగాణా వీణా హైదారాబాద్

హైదారాబాద్ లో బి జె పీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.జోరుగా సాగుతోంది.ఉస్మానియా యూనివ్సిటీ,విద్యానగర్. తార్నాక అంబర్ పేట సికింద్రాబాద్ చిక్కడ్ పెల్లి, బేగం పేట ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జోరందుకున్నాయి.ఇప్పటి వరకు 12 లక్షలకు పైగా బి జే పి సభ్యత్వ నమోదు పూర్తయిందని 50 లక్షల సభ్యత్వమే మా లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణా బి జె పి సభ్యత్వ నమోదు చైర్మెన్ రామ్ చందర్ రావు అన్నారు.ఆదివారం ఉ స్మానియా యునివర్సిటీ లో సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని బీ జె పీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు.హైదారాబాద్ సెంట్రల్ బీ జె పీ అధ్యక్షులు గౌతమ్ రావు.జనరల్ సెక్రటరీ గౌతమ్ రావు నాయకులు పాల్గొన్నారు.



# 9న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టీచర్ నియామక పత్రాలు .

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ దాదాపు పదివేల మందికి పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ నియామక పత్రాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారని చెప్పారు. సోమవారం సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని తెలిపారు.ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులందరినీ ఈ నెల తొమ్మిదో తేదీ మధ్యాహ్నం రెండు గంటలలోపే ఎల్బీ. స్టేడియానికి చేరేలా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్లను శాంతి కుమారి ఆదేశించారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను హైదరాబాదుకు చేరవేయడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి బస్సులో ఒక పోలీస్ కానిస్టేబుల్, సమన్వయ అధికారిని నియమించాలని సూచించారు. జిల్లా నుండి వచ్చే బస్సులకు వేదికకు సమీపంలోనే తగు పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అభ్యర్థులను స్టేడియం సమీపంలోనే దించే విధంగా చర్యలు చేపట్టాలని నగర పోలీస్ కమిషనర్‌కు సూచించారు. నగరంలో వర్షం వచ్చే అవకాశం ఉన్నందున రెయిన్ ప్రూఫ్ షామియానా వేయాలని అన్నారు.ఈ ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. స్టేడియంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అంద చేసేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం వృధా చేయకూడదు. సాగర్

కరీంనగర్ తెలంగాణవీణ

కరీంనగర్ మండలం నగునూరు గ్రామంలోని పరివార సమేత శ్రీ దుర్గ భవాని అమ్మవారి ఆలయంలో "అన్నం పరబ్రహ్మస్వరూపం దానిని వృధా చేయడం మహా పాపం " అనే నినాదంతో ముద్రించినటువంటి వాల్ పోస్టర్ ను ఆలయ పూజారి పవన్ శర్మ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాప అధ్యక్షులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నం వృధా చేయకూడదని ఆకలితో అలమటిస్తున్న ఎంతోమందికి అన్నాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రతిరోజు కోరుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతు ఇంకనూ భారతదేశంలో రెండు కోట్ల మంది ఒకపూట భోజనం లేక అలమటించే వాళ్ళు ఉన్నారని, దీనిని మనమందరం గుర్తుంచుకొని ఆహారం వృధా చేయకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్, ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్ ,సభ్యుడు వంగల పవన్, కన్నా కృష్ణ ,వేణుగోపాల్ శర్మ ,తదితరులు పాల్గొన్నారు.




# దేవి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని..

## - మున్సిపల్ వైస్ చైర్మన్: నందారం నరసింహ గౌడ్

అమీన్పూర్ : అక్టోబర్ 06, తెలంగాణవీణ :

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలని దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించిన అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం జ్ఞానేశ్వర్,సుధాకర్, మరియు తదితరులు పాల్గొన్నారు .

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్షేమమేనా..?

## - కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అనుమానం...? - పది నెలలుగా మీకోసం ఎదురు చూస్తున్నాం

## - వెతికి పెట్టాలని గజ్వేల్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు





తెలంగాణా వీణా, గజ్వేల్

కేసీఆర్ పై ఎన్నో ఆశలతో గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీకి పంపించగా, గత పది నెలలుగా కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనకు గురవుతున్నట్లు పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయిని యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి, లీగల్ సెల్ నాయకులు గోపాల్ రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్ రావులతో కలిసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల కోసం గజ్వేల్ ప్రజలు ఎదురు చూస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కేసీఆర్ లేనిదే చెక్కుల పంపిణీ జరగదని అధికారులు పేర్కొంటుండగా, ఆయనను వెతికి పెట్టాలని గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే వారం రోజుల్లో కేసీఆర్ జాడ తెలపని పక్షంలో తామే వెతుక్కుంటామని, ఎమ్మెల్యేగా విధులు మరిచిన ఆయన ప్రతినెల వేతనం మాత్రం పొందుతున్నట్లు ఎద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజల కాలికి ముల్లు దిగితే పంటితో తీస్తనన్న కెసిఆర్ జాడ లేకపోగా, గజ్వేల్ ప్రజలకు కష్టాలు అనే ముళ్ళు గుచ్చుకుందని తీయడానికి రావాలని కోరారు. నీ యోగ క్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత నిన్ను గెలిపించిన గజ్వేల్ ప్రజలకు ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ కనిపించని పక్షంలో తామే ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నర్సింహ రెడ్డి, బాబా, శ్రవణ్ కుమార్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ,
లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# అమ్మవారికి ప్రత్యేక పూజలు. ..

## కార్పొరేటర్ సునీత రాము యాదవ్.

**తెలంగాణ వీణ,మల్కాజిగిరి...**

మల్కాజిగిరి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. ఆదివారం దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా యాదవ్ నగర్ లోని సిద్ధి వినాయక దేవాలయంలో శ్రీ మహా లక్ష్మీ దేవి అమ్మవారికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో %దీ=ా% సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కి ఆహ్వానం..

## కాంగ్రెస్ నాయకులు.

**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి...**

మల్కాజిగిరి నేరేడ్మెట్ లో జరిగే దేవీ నవరాత్రుల ఉత్సవాలకు రావాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు మల్కాజిగిరి, నేరేడ్మెట్ కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం అందజేశారు. ఆదివారం దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జన్నే పల్లిలోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసి నేరేడ్ మెట్ డివిజన్ లో జరిగే నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేరేడ్ మెట్ డివిజన్ సీనియర్ నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, కె చెన్నారెడ్డి, యాది తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ మీరెక్కడ

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బండారు శ్రీకాంత్ రావు

**తెలంగాణ వీణ గజ్వేల్**

కెసీఆర్ వారంలోగా పోలీస్ అధికారులు జాడ తెలియజేయకపోతే మేము వెతుకుంటాం అని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనిపించడం లేదంటూ గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, స్థానిక నేతలతో కలిసి పిర్యాదు చేశారు.



# దుబ్బాక జమా మసీద్ కమిటీ నిర్వహించిన జల్సా సిరాతున్ నబి సమావేశ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు

## హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ

**తెలంగాణ వీణ దుబ్బాక**



ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందూ ముస్లింల సోదర భావము చాలా అన్యోన్యమైనదని అన్నారు. భగవద్గీత అయిన బైబిల్ అయిన ఖురాన్ అయిన మనకు చెప్పేది ఒకటే మన తరం నుంచి మన తర్వాత తరానికి కూడా మానవత్వం, నైతిక విలువలు చెప్తూ ఎప్పుడూ ధర్మం వైపు ఉండాలని అన్నారు. ఆడపిల్లలను చదివించాలని వాళ్ళ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని దానికి తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. మహిళలను గౌరవించడం మహిళలకు అన్ని విషయాల్లో సమానత్వ హక్కులు ఇవ్వడం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన దుబ్బాక మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ గారిని అభినందించారు అలాగే ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరెన్నో నిర్వహించాలని ఇలాంటి కార్యక్రమాలతో ప్రజలకి కుల మతాల పట్ల అవగాహన రావాలని ఆమెఅన్నారు.




# వర్గల్ క్షేత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం

- ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న దాతలు
- శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు చంద్రశేఖర శర్మ సిద్ధాంతి

**తెలంగాణ వీణ వర్గల్**

దాతలు, భక్తుల సంపూర్ణ సహకారంతోనే ఆలయ అభివృద్ధి సాధ్యపడిందని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. ఆదివారం తున్కిమక్త తాజా మాజీ సర్పంచ్ ఎల్క%శీ%టి సంతోష వెంకటేష్ రూ లక్షా 11 వేలు ఆలయ అభివృద్ధి నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు సంతోష వెంకటేష దంపతులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ముఖ్యంగా ధార్మిక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా వర్గల్ క్షేత్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అంతేకాకుండా దినదినాభివృద్ధి చెందుతున్న వర్గల్ క్షేత్రం వద్ద నిత్యం వేదగోష వినిపిస్తుండగా, నిత్యాన్న దానం, సామూహిక అక్షర శ్రీకారం, గోశాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు ఆలయ ప్రత్యేకతగా నిలుస్తున్నట్టు చెప్పారు. ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన శంభూగిరులపై ఆలయ సముదాయ నిర్మాణం తమ పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రతినిత్యం పండగ వాతావరణం నెలకొంటుండగా, అమ్మవారి క్షేత్ర వైభవం నాలుగు దిశలా వ్యాపించి భక్తుల కొంగుబంగారంగా ఆలయ సముదాయం విలసిల్లుతోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో వర్గల్ క్షేత్రాన్ని అగ్రగామిగా నిలపడమే ఏకైక లక్ష్యమని, గత మూడు దశాబ్దాలుగా వివిధ రకాలుగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ రుణపడి ఉంటుందని వివరించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిది

# నిరుపేదలకు వరం లాంటిది

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**తెలంగాణ వీణ గజ్వేల్**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురికి మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ శాసన సభ్యులు కేసీఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావుల సహకారంతో గతంలో అనారోగ్యంతో బాధపడి ఉండగా వారికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల నుండి మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులైన శిగుళ్ల మల్లేశంకి 50000, కె వినోదకి 34500 రూపాయల చెక్కులను ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమలు అమలు చేసి స్వర్గయుగం తీసుకోచిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలకు గుప్పించి అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల చేసిన రుణమాఫీ తూతూ మంత్రంగా చేసిందని ఇంకా చాలా మంది రైతులు రోడ్డు మీదకి వచ్చి ధర్నాలు చేస్తున్న పట్టనట్టు రేవంత్ ప్రభుత్వం ఉందని తెలిపారు. వెంటనే ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వానాకాలం పంటకు సంబంధించి ఇప్పటివరకు రైతు బంధు నిధులు వేయలేదని వెంటనే రైతుల ఖాతాలలో జామచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి



కాంగ్రెస్ నోరు మెదపడం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వన్నీ ప్రజలు అందరు ఇప్పుడు గుర్తుకు చేసుకుంటున్నారని కాంగ్రెస్ మాయలో పది స్వంత ఇంటి పార్టీని మర్చిపోయామని అంటున్నారని అన్నారు. ఇది ప్రజా పాలన కాదు అని ప్రజా వ్యతిరేక పాలన పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే మాయ పాలన అని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెరిగిన రైతులకు 24 గంటల కరంట్ అందించలేని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు తెలిపారు. మీడియా సాక్షిగా మంత్రులే పూటకు ఒక మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి గర్హనీయమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్ష హెూదాలో ఉన్న మేము అందరం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలు చేస్తామని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు విస్మరించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గుర్తు చేస్తూ ప్రజల తరపున ఉంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రనికి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ గారే సీఎం అవుతారని అన్నారు. తెలంగాణ అంటే కేసీఆర్, కేసీఆర్ అంటేనే తెలంగాణ అనే నానుడిని ఎవరు వేరు చేయలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబీకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి మాజీ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నాయకులు రామగౌడ్, బాలయ్య, సత్యగౌడ్, ఆగయ్య, శ్రీనివాస్, రాములు గౌడ్, నాంపల్లి, ముత్యం గౌడ్, కిష్టారెడ్డి, లచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, స్వామి, లబ్ధిదారుల కుటుంబాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణారావు కు వివాహాహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...మల్కాజ్ గిరి**

ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి కూతురు పెల్లి సందర్భంగా,కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు పెల్లి పత్రికను అందించిన మాజీ మంత్రి ,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి ఈ సందర్భంగా తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి .



తెలంగాణ వీణ
నిజం నిర్భ యంగా...

# జనరల్

# ఆర్పీలతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

## - జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలి

## - నూతన కమిటీ ఎన్నిక - సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

**తెలంగాణ వీణ గజ్వేల్**

మున్సిపల్ పట్టణాల్లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న ఆర్పీలకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేసి భీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం 6000 రూపాయల గౌరవవేతనమిస్తూ వేట్టి చాకిరి చేయించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సర్వేలు సంక్షేమ పథకాలు, ఎన్నికల కోసం అనేక రకాలుగా ప్రభుత్వ పనులకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. డ్వాక్రా మహిళలకు గ్రూపులు ఏర్పాటు చేయడం అనేక విధములైన రుణాలు మంజూరు ఇప్పించడం మరలా ప్రతినెల రుణాలు కట్టే విధంగా గ్రూప్ సభ్యులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. నిత్యం ఆన్లైన్ లో విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రారంభించినప్పుడు సభలు సమావేశాలకు డ్వాక్రా మహిళలను సమీకరించి విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్పీలందరికీ జీవో 60 ప్రకారం 19500 ఇవ్వాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నిక యూనియన్ గౌరవాధ్యక్షులుగా సందబోయిన ఎల్లయ్య,అధ్యక్షులుగా సుభద్ర, ప్రధాన కార్యదర్శిగా కల్పన, కోశాధికారిగా మనోహరి, ఉపాధ్యక్షులుగా పద్మ, వర కుమారి, సహాయ కార్యదర్శులుగా సంధ్య, పావని కమిటీ సభ్యులుగా ఫాతిమా, భవాని, కృష్ణలీలఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి నాయకులు వెంకట చారి ఆర్పిలు పాల్గొన్నారు.




# మంత్రి పొన్నం ప్రభాకర్ ను వివాహానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ సిద్దిపేట జిల్లా ప్రతినిధి**

తన కుమార్తె వివాహానికి రావాల్సిందిగా మినిస్టర్ క్వార్టర్స్ లో ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వివాహ పత్రికను అందజేసి ఆహ్వానించారు.



## మైనంపల్లి సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

# మెదక్ లో బతుకమ్మ సంబరాలు.. హాజరు కానున్న మంత్రులు

## - కొండా సురేఖ...సీతక్కసింగర్ మంగ్లి...

## - ఏర్పాట్లను పరిశీలించిన మైనంపల్లి హన్మంతరావు

**తెలంగాణ వీణ మెదక్**

మైనం పల్లి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కలశాల మైదానంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహిళా మంత్రులు కొండా సురేఖ,సీతక్క,ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,లు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి 10 వేల మంది మహిళలు హాజరు కానున్నారని మైనంపల్లి సోషల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలిపారు.సింగర్ మంగ్లి తో పాటు మహిళా కార్పొరేషన్ చైర్మన్లు శోభా రెడ్డి,నిర్మలా జగ్గారెడ్డి,తదితరులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో 10 వేల మంది మహిళలలకు చీరల పంపిణీ చేయనున్నారు.ఏర్పాట్ల ను పరిశీలించినమైనంపల్లిజూనియర్ కళాశాల మైదానంలో బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. 10 వేళా మంది మహిళలకు మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో చీరాల పంపిణీ. మంత్రులు కొండ సురేఖ,సితక్కసింగర్ మంగ్లీ, మహిళ కార్పొరేషన్ చైర్ పర్సన్ లు పాల్గొననున్నారు.





# అభివృద్ధి పేరుతో పేదల ఆస్తులు ధ్వంసం చేయడం తగదు

## - హైడ్రా, మూసి నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపాలి- పేదల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దు

## - ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తేనే గౌరవం దక్కుతుంది- అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి - శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి

**తెలంగాణ వీణ గజ్వేల్**

అభివృద్ధి పేరుతో పేదల ఆస్తులు ధ్వంసం చేయడం తగదని, అయితే హైడ్రా, మూసి బాధితులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాకే ముందుకు వెళ్లాలని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ లోని తన క్యాంపు కార్యాలయంలో నసీరుద్దీన్, మోహినుద్దీన్ తదితరులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. పేదల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ప్రజల ఆశలు ఆకాంక్షల కనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత పది నెలల వ్యవధిలో రాష్ట్రంలో అభివృద్ధి పడకేసిందని, ఎక్కడి సమస్య అక్కడే నిలిచిపోయినట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు, ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మికులకు ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపినట్లు విమర్శించారు. అయితే ఇచ్చిన హామీలకు భిన్నంగా కాంగ్రెస్ సర్కార్ ముందుకెళ్తుండగా, పరిస్థితి మారకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తదితరులు



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో సిద్దిపేట జగ్గు మల్లారెడ్డి

**తెలంగాణ వీణ సిద్దిపేట జిల్లా ప్రతినిధి**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు ప్రవేట్ పాఠశాలల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జగ్గు మల్లారెడ్డి వెల్లడించారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తానని తన అభిప్రాయాన్ని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ పోటీ చేయాలని స్నేహితులు, శ్రేయోభిలాషుల కోరికతో నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు సామాజిక వర్గాల ద్వారా పోటీలో ఉంటానని చెప్పారు. అందుకే ఈరోజు మంచి రోజు చూసుకుని చెబుతున్నాను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. 30 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చాను. మంజీర అక్షర ప్రభ కార్యక్రమాలు ద్వారా వయోజనులకు విద్య బోధించానని తెలిపారు. 1994 లో ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయునిగా పనిచేసి గురునాథ విద్యాలయం స్థాపించినట్లు అన్నారు. గురునాథ విద్యాలయంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి స్థిరపడ్డారని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల గొంతుక శాసనమండలిలో వినిపించాలని అందరి కోరిక మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు అనేక సామాజిక కార్యక్రమాలు చేసి అందరి అభిమానాన్ని పొందాను. తెలంగాణ ఉద్యమంలో నా వంతుగా క్రియాశీల పాత్ర పోషించానన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులతో కలిసి పనిచేశానన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి బీద స్థాయి నుండి పైకి వచ్చానని, అప్పుడు నన్ను అందరూ అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. ప్రైవేటు పాఠశాలల దీన పరిస్థితి లో ఉన్నప్పుడు కూడా ఉద్యమంలో



పాల్గొన్నామని అన్నారు. ఉద్యమం సమయంలో ప్రైవేటు పాఠశాలల తరపున ప్రొఫెసర్ కోదండరాంకు మా అభిప్రాయం చెప్పినట్లు పేర్కొన్నారు. గురునాథ విద్యాలయం ద్వారా ఎంతో మంది నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగం కల్పించానని చెప్పారు. ప్రైవేటు పాఠశాల కొనసాగిస్తూనే ప్రైవేట్ పాఠశాలల సంఘానికి ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన, తర్వాత మూడు జిల్లాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్నానని చెప్పారు.ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు కాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల తరపున కూడా పోరాడుతాననీ తెలిపారు. సంక్షేమ నిధి ఏర్పాటుచేసి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల అభివృద్ధి కోసం వినియోగిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీ తీసుకోస్తుందని, దీని ప్రకారం ఎస్ఎస్సి బోర్డు ఇంటర్ బోర్డు ఉంటాయా ఉండవా అనేది ఎవరికి తెలియదన్నారు. ప్రభుత్వం తమను కనీసం చర్చలకు కూడా పిలువలేదని వాపోయారు.ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు సెక్యూరిటీ లేకుండా పోయిందన్నారు. వారికోసం ఆరోగ్య భీమా, డబుల్ బెడ్ రూమ్ ఇల్లా కేటాయింపులు, అన్ని పథకాలు వారికి అందేలా చూస్తానన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని కోరారు. ఇదివరకు విస్తృతంగా ఓటు నమోదు కార్యక్రమం చేపట్టానని, రెండు పాస్ ఫోటోలు సర్టిఫికెట్లు ఇస్తే ఎండోమెంట్ చేయిస్తామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని, ఇలాంటి వాటినీ ప్రశ్నించాలంటే మన తరుపున శాసనమండలిలో ఎమ్మెల్సీగా మనం ఉండాలన్నారు. సమాజం మనకేమిచ్చింది అని చూడకుండా సమాజానికి మనమేం చేశామనేదే చూడాలన్నారు. పేద విద్యార్థుల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం పాటుపడతానని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రైవేటు పాఠశాలల సంఘం ఎలా పనిచేస్తుందో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు. నిరుపేద ఇంట్లో పుట్టిన తనకు ఇంత ఎదగడానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతోనే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకటే గ్రూపు, అందరం కలిసికట్టుగా పోరాడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సత్తయ్య, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం ప్రతినిధులు సంపత్ కుమార్, సత్యం, కృష్ణమాచారి, హనుమంత రెడ్డి, రమేష్,సంతోష్ కుమార్, ఎజాస్ అహ్మద్, చల్ల శ్రీనివాస్ రెడ్డి,భగవాన్ రెడ్డి,హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

**తెలంగాణ వీణ జగదేవాపూర్**

జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన గుర్జకుంట పరమేశ్వర్ నిన్న అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు, విషయం తెలుసుకున్న మండల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ స్థానిక మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాష్ట మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి,గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంజయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు కనకయ్య,రాజు నర్సింలు ,కనకయ్య,ప్రశాంత్,నర్సింలు,నాగరాజు,కనకరాజు,కృష్ణ,ప్రవీణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వ నామోదు లో వేగం పెంచాలి

**తెలంగాణవీణ,తూప్రాన్ /మనోహరాబాద్ :-**

బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు లో వేగం పెంచాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ అన్నారు. ఆదివారం మనోహరాబాద్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన సమావేశంలో అయన మాట్లాడుతూ బిజెపి మె నమోదు కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని అన్నారు. బిజెపిని పార్టీ బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలు,వార్డు కమిటీలు ప్రతి వీధిలో పార్టీ సభ్యత్వాల కోసం ఇంటింటికి వెళ్లి సభ్యత్వాలు స్వీకరించాలని ఆయన సూచించారు. ఎన్నికలలో అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని కోరారు,, ఈ కార్యక్రమం లో రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ , భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, లక్ష్మణ్ సింగ్,మండల అధ్యక్షులు నరేందర్ చారి, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ ఐలయ్య , వెంకటేష్ ,మరియు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సహకరించి భవిష్యత్తు ఉద్యమాలకు కలిసి రావాలి

## - ఎంఈఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ

**తెలంగాణవీణ, గజ్వేల్**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సహకరించి భవిష్యత్తు ఉద్యమాలకు కలిసి రావాలని ఎంఈఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో చేబర్తి యాదగిరి మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని, ఎస్సీ ఉప కులాలు సహకరించాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని వర్గీకరణ అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. అలాగే దళితుల ఉమ్మడి సమస్యలపై అందరూ కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి పెరిగిన జనాభా ప్రాతిపదికన పెంచే విధంగా, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనకై అన్ని దళిత ఉపకులాలు కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఉమ్మడి సమస్యల సాధన ప్రక్రియ కొనసాగుతూనే రాజ్యాధికార దిశగా అడుగులు వేయడానికి అందరకు కలిసి రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, దళితులకు ఉన్న అనేక సమస్యలు సాధించుకోవడానికి ఉమ్మడి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. దళితులలోని మేధావి వర్గం వివిధ సంఘాలు అలాగే మాదిగ మాదిగ ఉపకులాల సంఘాలు అందరూ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ముందుకు రావాలని అన్నారు. దాదాపుగా 18 నుండి 20 శాతం ఉన్నటువంటి దళితులంతా ఒక్కటై రాజ్యాధికారం దిశగా కలిసి రావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరిపల్లి నాగభూషణం మాదిగ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతగల్ల మహేష్ మాదిగ, ఎర్రోళ్ల గంగాధర్ మాదిగ, మాచపురం యాదయ్య మాదిగ, గజ్వేల్ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పాగుచ్ఛం అందజేసి సత్కరించారు.ఆలేరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందుతున్న పథకాలు,అభివృద్ధి పనులు,నియోజకవర్గనికి నలుమూలల వస్తున్న గోదావరి జలాల అంశాలను చర్చించారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలని మానుకోవాలి

- కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు
- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేసీఆర్
- ప్రజలు తిరగబడే రోజు త్వరలోనే ఉంది
- మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**తెలంగాణవీణ, గజ్వేల్**



గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలని మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ బాద్యులు, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వంటేరు ప్రతాప్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. కేసీఆర్ ధ్యాస తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అన్నారు. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేసీఆర్ అని అన్నారు. 75 సంవత్సరాల కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నలిగిపోయారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసిఆర్ పులి నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ గత పది సంవత్సరాల పరిపాలన కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా అవినీతి లేకుండా గడపగడపకు అందించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో భారత దేశంలోనే ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ దని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు గజ్వేల్ నియోజకవర్గం ఎట్లుండే గత కేసిఆర్ పరిపాలనలో గజ్వేల్ నియోజకవర్గం ఎట్లా అయిందని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కెసిఆర్ పరిపాలన హయాంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఒక విధంగా చెప్పాలంటే కెసిఆర్ అభివృద్ధి ప్రదాత సంక్షేమ ప్రదాత అన్నారు. కెసిఆర్ అభివృద్ధిలో సంక్షేమంలో గజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలను మార్చారన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు వృద్ధాప్య వికలాంగ నేత గీత చేనేత కార్మికులకు పెన్షన్లు, రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలు కల్పిస్తూ కొనుగోలు చేయడం, అయితవేదికలను ఏర్పాటు చేయడం, ముదిరాజ్ గంగపుత్రులకు ఉపాధి కొరకు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో 100 కోట్ల రూపాయలతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం, గొల్ల కురుమ యాదవుల సోదరులకు ఒక్కో యూనిట్ ద్వారా 1,80,000 విలువ కలిగిన చేప పిల్లలను సబ్సిడీపై అందించడం, రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటును గత కేసిఆర్ ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. కాకుండా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో రంజాన్ తోఫా ఇవ్వడం జరిగిందన్నారు. క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ కానుకగా గిఫ్ట్ కానుకగా కేసీఆర్ ఇచ్చారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరల పంపిణీని గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గంలో ఎటు చూసినా రెండు లైన్ల రోడ్లు దర్శనమిస్తాయన్నారు. ఎటు చూసినా పల్లెలు ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉన్నాయన్నారు. ఎటు చూసినా హరిత విప్లవం లాగా చెట్లు దర్శమిస్తాయన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో వ్యాపారవేత్తలు రియాల్టర్స్ బిల్డర్స్ చిన్నతర పరిశ్రమల వారు సామాన్య ప్రజలు సైతం తలెత్తుకొని ఉపాధి దొరుకుతూ జీవనం కొనసాగించారన్నారు. అబద్ధపు 420 అమలు కాని హామీలతో, అమలు కాని 6 గ్యారెంటీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను ఆరు గారెంటీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉండే కాంగ్రెస్ నాయకులు చిల్లర మల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో 10 గ్రూపులు ఉన్నాయని తెలిపారు. నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతూ మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లరమల్లర మాటలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకను వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలు తిరగబడే రోజు త్వరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి పంగ మల్లేశం, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బందే మధు, తాజా మాజీ సర్పంచులు, శ్రీనివాస్ రెడ్డి దయాకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అహ్మద్ తదితరులున్నారు.

# వర్గల్ క్షేత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం

## - ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న దాతలు

## - శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు చంద్రశేఖర శర్మ సిద్ధాంతి

**తెలంగాణ వీణ వర్గల్**

దాతలు, భక్తుల సంపూర్ణ సహకారంతోనే ఆలయ అభివృద్ధి సాధ్యపడిందని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. ఆదివారం తున్కిమక్త తాజా మాజీ సర్పంచ్ ఎల్క%శీ%టి సంతోష వెంకటేష్ రూ లక్షా 11 వేలు ఆలయ అభివృద్ధి నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు సంతోష వెంకటేష దంపతులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ముఖ్యంగా ధార్మిక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా వర్గల్ క్షేత్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అంతేకాకుండా దినదినాభివృద్ధి చెందుతున్న వర్గల్ క్షేత్రం వద్ద నిత్యం వేదఘోష వినిపిస్తుండగా, నిత్యాన్న దానం, సామూహిక అక్షర శ్రీకారం, గోశాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు ఆలయ ప్రత్యేకతగా నిలుస్తున్నట్టు చెప్పారు. ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన శంభుగిరులపై ఆలయ సముదాయ నిర్మాణం తమ పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రతినిత్యం పండగ వాతావరణం నెలకొంటుండగా, అమ్మవారి క్షేత్ర వైభవం నాలుగు దిశలా వ్యాపించి భక్తుల కొంగుబంగారంగా ఆలయ సముదాయం విలసిల్లుతోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో వర్గల్ క్షేత్రాన్ని అగ్రగామిగా నిలపడమే ఏకైక లక్ష్యమని, గత మూడు దశాబ్దాలుగా వివిధ రకాలుగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ రుణపడి ఉంటుందని వివరించారు.



# పట్టభద్రుల ఓటు నమోదుకి ఉచిత సెంటర్లు

**తెలంగాణవీణ, గజ్వేల్**

2025 మార్చి నెలలో జరిగే ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే పట్టభద్రుల కోసం గజ్వేల్లో ఉచిత నమోదు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ప్రసన్న హరి కృష్ణ టీం సభ్యులు మల్లికార్జున్, సాధక్ పాషా, మధు, బాబు తెలిపారు. గజ్వేల్ లో మొత్తం మూడు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అయ్యప్ప దేవాలయం ఎదురుగా ఉన్న విద్యార్థి బుక్ డిపో, సంగాపూర్ రోడ్డులో ఉన్న గ్లోబల్ కంప్యూటర్ సెంటర్, పెంటాచారి హాస్పిటల్ దగ్గర ఉన్న వేంకటేశ్వర కమ్యునికేషన్ సెంటర్ లో ఉచిత ఓటు నమోదుకు అవకాశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 2021 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. నవంబర్ 6 వ తేది ఓటు నమోదుకి చివరి తేదీ అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# కొండ పైన శరన్నవరాత్రి వేడుకలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**



శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శ్రీ లలితాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం మరియు ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణములు గాయత్రీ జపములు లలిత సహస్రనామార్చన మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ జరిగినాయి....సాయంకాలం శ్రీదేవి చతుష్షష్టి ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ చేశారు



# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

**తెలంగాణ వీణ/ యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.బొమ్మలరామారం 48 చెక్కులు.తుర్కపల్లి.34 చెక్కులురాజపేట.25 చెక్కులుయాదగిరిగుట్ట టౌన్.19.చెక్కులుమండలం యాదగిరిగుట్ట 57 చెక్కులుమోటకొండూరు.23చెక్కులుఆలేరు.26 చెక్కులుఆత్మకూరు.47చెక్కులు గుండాల.27చెక్కుల ను లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.





# పద సంచాలన్ రూట్ మార్చ్ లో పాల్గొన్న పోతగాని గోపాల్ గౌడ్..

**తెలంగాణ వీణ/నాచారం:**

రాష్ట్రీయ స్వయం సేవక్ ఉప్పల్ భాగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవ కార్యక్రమం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో నిర్వహించడం జరిగింది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుండి, దుర్గానగర్, రాంరెడ్డి నగర్, నాచారం విలేజ్, వైజయంతి,ఈఎస్ఐ హాస్పిటల్, సావర్కర్ నగర్, బాబానగర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు పద సంచాలన్ రూట్ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తలుగా పంకజ్ మిశ్రా,శ్రీరామ్ భరత్, ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కరసేవకులు పోతగాని గోపాల్ గౌడ్ మరియు ఇతర కరసేవకులు, హిందూ బంధువులు, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.






# పోలీసు శాఖ ఆరోగ్య భద్రత కోసమై వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది రామ్ దేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యం





**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్ లో పోలీస్ సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం, బాలనగర్ డివిజన్ లోని పన్నెండు పోలీసు స్టేషన్లలో గల పోలీసు సిబ్బందికి కూకట్ పల్లి రామ్ దేవ్ హాస్పిటల్లో యాన్యువల్ హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 6 గంటలకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీ శ్రీనివాస్ రావు చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలనగర్, కూకట్ పల్లి, కె.పి.హెచ్.బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కుకట్ పల్లి, జీడి మెట్ల, కే పి హెచ్ బి, బాలానగర్ స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ మొదలుకొని కానిస్టేబుల్స్ వరకు ఉన్న అన్ని విభాగాల వారికి ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. సి బి పి, సి యూ ఇ, ఎఫ్ బి ఎస్, పి ఎల్ బి ఎస్, హెచ్ బి ఏ 1సి,టి3,టి4, టీ ఎస్ హెచ్, ఎల్ ఆఫ్ టీ, లిపిడ్ ప్రొఫైల్, ఆర్ ఎఫ్ టీ, యు ఎస్ జి అబ్డొమెన్, పాప్ స్మియర్ ఫర్ ఫీమేల్ ,పాప్ సమీర్ ఫర మేల్స్,డయాబెటిక్ న్యూరోపతి, బి ఎం ఐ, ఈ సి జి, చెస్ట్ ఎక్స్ రే,2డి ఎకో, ఫైబ్రో స్కాన్, బయో తీసియో మీటర్, కంటి పరీక్షలు, బోన్ మినరల్ డెన్సిటీ, బి ఎం ఐ మరియు న్యూట్రిషనల్ అసెస్మెంట్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పై కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ ,550మంది పోలీసు సిబ్బందికి ఒక్కొక్కరికి 17 వేల రూపాయలు విలువ చేసే పరీక్షలు ఉచితంగా నిర్వహించటం అనేది చాలా హర్షణీయమైన విషయం అని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ని శాలువా మరియు పుష్పగుచ్చాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, సమాజం యొక్కభద్రతకై పోలీసు శాఖ వారు అహర్నిశలు శ్రమిస్తారు అటువంటి పోలీసు శాఖ వారి ఆరోగ్య భద్రత కోసమై ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ, కరోనా సమయంలో పోలీసు శాఖ వారు ఈ సమాజానికి చేసిన సేవ చిరస్మరణీయమనీ, సమాజంలోని ఏ పౌరునికి ఎటువంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ వారినే అని, సమస్యనుపరిష్కరించడంలో ఎన్ని అవాంతరాలు కష్టనష్టాలు ఎదురైనా కూడా సమస్యను పరిష్కరించడమే తమ అంతిమధ్యయంగా పోరాడే అంత గొప్ప పోలీసు శాఖ వారికి ఈ రోజున ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయడం ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయం అని అన్నారు. ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు ఇచ్చినందుకు కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు కీ, బాలానగర్ ఏసిపి హనుమంతరావు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు




తెలిపారు. ఏసీపి హనుమంతరావు ఈ మెగా వైద్య శిబిరం పర్యవేక్షించి సమాజానికి ఇంత మంచి ఆరోగ్య సేవలను అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఇన్స్పెక్టర్ కె. ముత్తు , కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు , బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు , అల్లాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి , జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కే. క్రాంతి కుమార్ , జీడిమెట్ల ఇన్స్పెక్టర్ జి.మల్లేష్ , బాలానగర్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ కుమార్ , సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. ఉదయం 6 గంటలకు రాందేవ్ హాస్పిటల్లో ప్రారంభమైన, ఈ వైద్య శిబిరంలో రాందేవ్ రావ్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ డ్యూటీ డాక్టర్స్ నర్సులు మరియు అడ్మిన్ మేనేజర్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ , సీఈవో డాక్టర్ యోబు , డ్యూటీ డాక్టర్స్ డాక్టర్ జుబైర్, డాక్టర్ అలీ ,డాక్టర్ అనూష, డాక్టర్ మణి ,డాక్టర్ శ్రావణి, డాక్టర్ రేవతి ,డాక్టర్ ఎం శ్రావణి, అలాగే అడ్మిన్ మేనేజర్లు రమాదేవి ,ప్రదీప్ ,క్రాంతి కుమార్ ,సురేష్ రాజు, భారతి, నాగేంద్ర, రవీంద్ర ,సుగుణ రావు ,శ్రవణ్ రెడ్డి, రామ్ కళ్యాణ్, లలిత ,పి వరలక్ష్మి, వరలక్ష్మి, యాస్మిన్ బేగం, రామస్వామి వంశీ రణదీప్ , సాయి చందర్, ఇన్చార్జ్ సిస్టర్స్ అనూష ,శోభ, శ్వేత, ద్వారక ,సునీత, జ్యోతి పాల్గొనడం జరిగింది.

# వనస్తలి పురంలో జే ఎస్ ఆసుపత్రి ప్రారంభం

**తెలంగాణా వీణా హైదారాబాద్**

ఎల్ బి నగర్ శివారులోని వనస్థలి పురంలో నూతన జే ఎస్ ఆసుపత్రి ప్రారంభమైంది మాజీ ఎం పి మధు యాష్కి గౌడ్,రామ్మోహన్ గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ మోహిని నాయక్ హసుపత్రి ఎం డి డా .శ్రీనివాస్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు.హసు పత్రి సూపర్ డెంట్ రామ్ దాస్ కాలని అధ్యక్షులు ఆనంద్ రావు రాజేష్ రెడ్డి వేంకటేశ్వర రెడ్డి తదిరులు పాల్గొన్నారు.




# మోడల్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన కార్యక్రమం

**తెలంగాణా వీణా, గజ్వేల్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి ప్రభుత్వ మోడల్ కళాశాలకు చెందిన 20 మంది ఒకేషనల్ విద్యార్థినిలకు గజ్వేల్ పట్టణంలోని మల్టీమీడియా మరియు బ్యూటీ పార్లర్ కేంద్రాలలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.వన్నెస్స ఆదేశాలతో 10 రోజులపాటు అవగాహన కార్యక్రమం ఉంటుందని మల్టీమీడియా ఉపాధ్యాయుడు పి.నవీన్ కుమార్ తెలిపారు. ఫోటోగ్రఫీ, ఫ్లెక్స్ ఎడిటింగ్ %ు% ప్రింటింగ్, వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు %ూ=% ఫ్లెక్సీ ప్రింటర్స్ ఆర్గనైజర్ వెంకట్ గౌడ్ తెలిపారు.



# క్రికెట్ పోటీ లో కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల జట్టు విజయ భేరి..

**కరీంనగర్ లీగల్ తెలంగాణవీణ**

వరంగల్ బార్ అసోసియేషన్ తో ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలో కరీంనగర్ న్యాయవాదుల జట్టు విజయ భేరి మోగించారు. వరంగల్ లోని ఫాతిమా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ క్రికెట్ మైదానం లో ఆదివారం జరిగిన క్రికెట్ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ న్యాయవాదుల టీం నిర్ణిత 16 ఓవర్లలో 8 వికెట్స్ నష్టానికి 118 రన్స్ చేయగా అనంతరం బ్యాటింగ్ కు దిగిన కరీంనగర్ బార్ అసోసియేషన్ టీం 13 ఓవర్లలో 4 వికెట్స్ నష్టానికి లక్ష్యాన్ని చెందించి విజేతలుగా నిలిచారు. గెలిచిన కరీంనగర్ బార్ అసోసియేషన్ జట్టు తరుపున మడిపెల్లి రవి కెప్టెన్గా వ్యవహారించారు. విజేతలను కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందించారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

## - శ్రీకృష్ణ మెన్స్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవం


## - ముఖ్యఅతిథిగా హాజరైన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఊరుకొండ అక్టోబర్ 6 తెలంగాణవీణ**

ఉరుకొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన రాచకొండ గోపి శ్రీకృష్ణ మెన్స్ బ్యూటీ పార్లర్ ను నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ కరాటే అసోసియేషన్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమం పూజా కార్యక్రమం నిర్వహించారు .రాచకొండ గోపి జనార్దన్ రెడ్డినీ వచ్చిన ప్రజా ప్రతినిధులను సన్మానించారు.ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం రాచకొండ గోపి కుటుంబ సభ్యులను ముచ్చర్ల జనార్దన్ రెడ్డి సన్మానించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాత్లవత్ గిరి నాయక్, మ్యాకల శ్రీనివాసులు, ముచ్చర్ల లక్ష్మారెడ్డి, ఓర్సు ఆంజనేయులు, బచ్చలకూర రమేష్, శ్రీనివాస్ రెడ్డి, గోపి,మాజీ సర్పంచులు రాజయ్య, సుదర్శన్, ఎం జె ఆర్ యువసేన సభ్యులు సందీప్ కుమార్,కొమ్ము శీను, కిట్టు , కిరణ్,బండి మల్లేష్ , మల్లెపల్లి వెంకట్, వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలియజేశారు.





# మేడిపల్లి రెండవ డివిజన్ బాపూజీ నగర నూతన అధ్యక్షుడిగా బాల్ద వెంకటేష్ ఎన్నిక ..

**తెలంగాణవీణ మేడిపల్లి అక్టోబర్ 6**



మేడిపల్లి బాపూజీ నగర నూతన అధ్యక్షుడిగా బాల్ద వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో రెండవ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అధ్యక్షుడు బాల్ద వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బిక్నుడు రాజయ్య, కోశాధికారి కన్న ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు బండారు కిష్టయ్య, సంయుక్త కార్యదర్శులు బండారు యాదమ్మ, శ్యామల రఘు, ముఖ్య సలహాదారులు శ్యామల సాయిలు,బాసవేసి వెంకటయ్య,కడెం యాదగిరి, జూపల్లి యాదగిరి,బండారు యాదగిరి,కార్యవర్గ సభ్యులు నిమ్మల మల్లేష్,ఎం శ్రీనివాస్,మాలే విష్ణుమూర్తి,నరేంద్ర వర్మ,మేకల అనిత,బిబ్బల రామచందర్,గునుపూరి రమేష్,మంగలపల్లి క్రిష్ణ, బండారు సుమిత,శ్యామల సోమమ్మ,బండారు యాదమ్మ,శ్యామల లలిత ఎన్నికైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బాల్ద వెంకటేష్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బాపూజీ నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.కాలనీ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,ప్రధానంగా రోడ్లు,భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి వసతులు మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్ , తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# లలితాదేవిగా భక్తులకు దర్శనం

# వేలాదిగా తరలివచ్చిన భక్తులు

## భక్త జనసందోహంతో కిటకిటలాడుతున్న కరీంనగర్ మహాశక్తి ఆలయం

**కరీంనగర్ తెలంగాణవీణ**

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజైన ఆదివారం లలితాదేవి అవతారంలో మహాదుర్గా దేవి అమ్మవారు భక్తులకు దర్శనిమిచ్చారు. దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అట్లాగే సరస్వతి, మహాలక్ష్మీ అమ్మవార్లను ఆలయ నిర్వాహకులు చెరుకు గడలతో అందగా ముస్తాబు చేశారు. ఆదివారం సైతం మహాశక్తి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం భక్తుల తరలివచ్చి మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆలయంలో భవానీ మాల వేసుకున్న భక్తులతో సందడిగా మారింది. వేలాది మంది భక్తులు ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు అమ్మవారి ఆలయంలోనే ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# గ్లోబల్ హిందూ ఫెడరేషన్ మొబైల్ అప్లికేషన్ ప్రారంభోత్సవం

## హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం

**తెలంగాణవీణ మేడిపల్లి అక్టోబర్ 6**

గ్లోబల్ హిందూ ఫెడరేషన్ మొబైల్ అప్లికేషన్ను ఆదివారం సికింద్రాబాద్ వేదికగా అధికారికంగా ప్రారంభించడంతోప్రపంచవ్యాప్తంగా హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించారు. ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా సుభాష్ అగర్వాల్, కమ్లేష్ మహారాజ్, బంగారయ్య శర్మ, యోగీశ్ ప్రభు, వీరధర్మజ స్వామి, శ్యామ్ సుందర్, కొత్తకొండ రాజు, జిగ్నేష్ జోషి, నందికొండ రమేష్, గోవింద్ రాజు, గాయత్రి, దేవిక, పరమేశ్వరి, అనిల్ కటికర్ మరియు మదన్ గుప్తాలుహాజరయ్యారు.శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్, గ్లోబల్ హిందూ ఫెడరేషన్ లక్ష్యాలను శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చైర్మన్ సీడీ చౌహాన్ గ్లోబల్ హిందూ ఫెడరేషన్ లక్ష్యాలను వివరించారు.ఈ అప్లికేషన్ ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఉందని, సంఘంలో ఐక్యతను మరియు సహకారం పెంచే విధంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి హిందూ సంస్థ గ్లోబల్ హిందూ ఫెడరేషన్ వెబ్సైట్ www.globalhindufederation.netలో నమోదు చేసుకుని, కలసి పోరాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు సీడీ ఛవాన్ చేసిన విషన్ సాహసాన్ని ముఖ్య అతిథులు ప్రశంసించారు. హిందూ సంస్థలను కలుపుతూ, వాటిని బలపరిచే వేదిక ఎంత ముఖ్యమో గుర్తించారు. గ్లోబల్ హిందూ ఫెడరేషన్ అప్లికేషన్, సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లడానికి హిందూ సంస్థలకు సహకారం అందించడానికి ఒక కీలక వేదికగా నిలుస్తుందన్నారు.ఈ ప్రారంభోత్సవం హిందూ సంస్థలకు సరికొత్త నాంది పలుకుతోందని, ఇప్పుడు అవి ఒక సమన్విత డిజిటల్ వేదికను ఉపయోగించి, కలసికట్టుగా పనిచేసి సాధారణ లక్ష్యాలను చేరుకోగలవు. ఈ వెబ్సైట్ లో అన్ని హిందూ సంఘాలు నమోదు చేసుకోవలసింది గా కోరారు.




# భగత్ సింగ్ నగర్ కాలనీలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు..

## బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచులకు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. నేదునూరి జ్యోతి, రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శి.

**తెలంగాణవీణ మేడిపల్లి అక్టోబర్ 6**

మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. మహిళా సమైక్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుట ద్వారా పూల మొక్కల్ని పెంచడానికి అవకాశం కల్పించాలని ప్లాస్టిక్ నిషేధించి జీవ పర్యావరణాన్ని, ప్రాణికి చోటు కల్పించాలని. పాలకులపై ధ్వజమెత్తారు.ఆడపడుచులు అత్తగారి ఇంటి నుండి తల్లి గారి ఇంటికి వచ్చి ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరాధారణకు గురవుతుందన్నారు. సామ్రాజ్యవాద విష సంస్కృతితో డీ.జే లు ప్లాస్టిక్ పువ్వులు వచ్చి ప్రజా సంస్కృతిపై దాడి చేయడానికి మహిళను దేవతగా పూజిస్తూనే మరొకవైపు రుణ హత్యలు అత్యాచారాలు వరకట్న హత్యలు జరుగుతున్నాయని. చట్టం ధనవంతుల చుట్టమై నేరస్తులను కాపాడడం విచారకరమన్నారు. మహిళలపై దాడులను నివారించాలని మహిళా కమిషన్కు అబద్ధ అధికారాలు బదిలాయించాలన్నారు. పాఠశాల స్థాయి నుండి బాలికల పట్ల మహిళల పట్ల సమాజం పట్ల నిర్వర్తించవలసిన కర్తవ్యాలను బోధించాల్సిన అవసరం ఆవశ్యకతమైందన్నారు. స్థానిక సంస్థలలో చట్టసభలలో రాజకీయ పార్టీలలో సైతం జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి సమాజాభివృద్ధిలో మహిళలని భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడ్చల్ జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే లక్ష్మి, సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, మేడిపల్లి మండలం అధ్యక్షులు జ్యోతి, నీలిమ, మహేశ్వరి, నర్సమ్మ, కమలమ్మ, యాదమ్మ ,నర్సమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శనం చేసుకున్న రాములు

**తెలంగాణవీణ అక్టోబర్ 6 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను ఆదివారం రోజు దర్శనం చేసుకున్న కేటీఆర్ సేన మానకొండూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు ఒరుపుల రాములు యాదవ్, వారితోపాటు దాసరి ఐలయ్య యాదవ్ మరియు దాసరినాగరాజు యాదవ్ మరియు ఓరుపుల వంశీ యాదవ్ కుడుదుల సాయి యాదవ్ మరియు ఎద్దు వెంకటేష్ యాదవ్ దాసరి సిద్దు యాదవ్ ఓ రుపుల ప్రశాంత్ యాదవ్ మరియు ఓరుపుల అమర్ యాదవ్ ఓరుపుల రాజు యాదవ్ దాసరి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# జన్నారం మండల మాదిగ సంఘము కమిటీ ఎన్నిక.

**జన్నారం 6అక్టోబర్తెలంగాణవీణ**

జన్నారం మండల మాదిగ సంఘము కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. మాదిగ సంఘ పెద్దల ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో జన్నారం మండల కమీటీ ని ఎన్నుకున్నారు. కమీటీ సభ్యులను మాదిగ సంఘా పెద్దలు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. జన్నారం మండల మాదిగ కమిటీ సంఘ అధ్యక్షులుగా కొండూకురి ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా జంగం రవి,ఉపాధ్యక్షులు- బచ్చల కృష్ణ,ఉపాధ్యక్షులు కొండుకురిరాజు,(దళిత రత్న అవార్డుగ్రహీత) కోశాధికారిగా మంద రాజేష్, ప్రచార కార్యదర్శిగా ముల్కల్ల రమేష్, సంయుక్త కార్యదర్శిగా మొలంగిరి చంద్రయ్య, సలహాదారులు గా కుంటల దుబ్బయ్య,కత్తెర పాక రాజేష్,తదితరులను ఎన్నుకున్నారు.









# హైకోర్టు తీర్పును ధిక్కరించిన మున్సిపల్ అధికారులు అనే శీర్షిక ప్రచురణతో

## ప్రజా సాక్షి కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు

**రామాయంపేట తెలంగాణవీణ**

రామాయంపేట పట్టణంలో ఓక.వ్యాపారి అనుమతికి మించిన నిర్మాణాన్ని తొలగించాలని స్వయంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ.మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో అక్రమ నిర్మాణం తొలగించాలని రెడ్డి కాలనీ వాసుల ఫిర్యాదు.చేసిన చలనం.లేదు పట్టణానికి చెందిన ఒక వ్యాపారి 114 చదరపు గజాలలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి టీ.జి.బి.పాస్ ద్వారా అనుమతులు తీసుకున్నాడు.114 చదరపు గజాలలో నిర్మాణం కోసం అనుమతి తీసుకున్న ఆయన, అనుమతికి మించి సుమారుగా 200 చదరపు గజాల వరకు నిర్మాణ పనులు ప్రారంభిం చారు. భవనం వెనుక వైపు ఉన్న రెడ్డి కాలనీవాసులు, అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగించాలని, లేకపోతే కాలనీకి వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో అదే కాలనీకి చెందిన కావేటి ఎల్లం అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.అనుమతికి మించి అధికంగా నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చాలని హైకోర్టు ఆదేశాలిచ్చి మూడు నెలలు అవుతున్న అధికారులు నిర్లక్ష్యం.వహిస్తుండడంతో

ఫిర్యాదు దారుడు ప్రజా సాక్షి డైలీ న్యూస్ కు.తెలపగా హైకోర్టు తీర్పును ధిక్కరించిన మున్సిపల్ అధికారులు అనే శీర్షిక ప్రచురణ కావడంతో వార్తకు వెంటనే స్పందించిన రామాయంపేట మున్సిపల్ తహసిల్దార్ ఎన్ఫోర్స్మెంట్ విభాగల అధికారులు తమ సిబ్బందితో వచ్చి అక్రమ నిర్మాణ కూల్చివేత పనులు ప్రారంభించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షిం చేది లేదని వారు స్పష్టం చేశారు.







ఎన్నో

# కష్టాలను ఎదుర్కొన్నా..

# సెట్స్‌లో ఏడ్చా: త్రిప్తి డిమ్రి

కెరీర్ ఆరంభంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని, అయినా పట్టుదలతో ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నానని చెప్పింది త్రిప్తి డిమ్రి. 'యానిమల్' చిత్రం ద్వారా యూత్‌లో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకున్న ఈ భామ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవలే 'బ్యాడ్ న్యూజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాటి రోజుల్ని గుర్తుచేసుకుంది. ' నాకు చదువుపై అంతగా ఆసక్తి ఉండేది కాదు. దాంతో మోడలింగ్ వైపు అడుగుపెట్టా. పేరెంట్స్ కూడా సినిమాల్లోకి వెళతానంటే అంగీకరించలేదు. %ఇండస్ట్రీ కొచ్చిన తొలినాళ్లలో ఏ విషయం మీద అవగాహన ఉండేది కాదు. దాంతో నా సహచర నటీనటులతో సన్నివేశం గురించి చర్చిందేదాన్ని. ఒకానొక సమయంలో ఇండస్ట్రీకి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా? లేదా? అనే సందిగ్ధంలో పడ్డాను. 'లైలా మజ్ను' షూటింగ్ టైమ్‌లో సెట్స్‌లో ఏడ్చాను. వాళ్లు ఏం చెబుతున్నారో, ఆ భాష ఏమిటో అర్థమయ్యేది కాదు. దాంతో ఇంటికెళ్లి రాత్రిళ్లు డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. ఎలాగో నా ప్రారంభ కష్టాల నుంచి గట్టెక్కి విజయాలను దక్కించుకున్నా' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ మూడు సినిమాలతో బిజీగా ఉంది.

'అప్పుడో

# ఇప్పుడో ఎప్పుడో'..

# నిఖిల్ కొత్త సినిమా

# ఫస్ట్ లుక్ రిలీజ్

కార్తికేయ, కార్తికేయ 2 సినిమాలతో పాన్ ఇండియా హీరోగా ఎదిగాడు టాలీవుడ్ యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్. ప్రస్తుతం ఈ కుర్ర హీరో స్వయంభు(%ాఝుఝుఎఎష్ట్రబ%)తో పాటు ది ఇండియా హౌస్ అనే సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో తాజాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు నిఖిల్. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అప్పుడో ఇప్పుడో ఎప్పుడో(%ాజూజూబంశీ ×జూజూబంశీ జుజూజూబంశీ%). బొమ్మరిల్లు సినిమాలోని బ్లాక్ బస్టర్ పాట అయిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే పాటను టైటిల్‌గా తీసుకున్నట్లు తెలుస్తుంది. %ఈ సినిమాకు స్వామిరారా దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా.. ఛత్రపతి, డార్లింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ టాప్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్స్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ మూవీని దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇక ఫస్ట్ లుక్ చూస్తే లవ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. కన్నడ చిత్రం సప్త సాగరాలు దాటి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది.















Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written